# దేవుని ఉగ్రత క్రింద ప్రవర్తన అభివృద్ధి

## Developing Character Under the Wrath of God

**పాఠ్యోద్దేశము :** దేవుని సహాయము లేకపోతే చెడు ప్రవర్తన అభివృద్ధి అవుతుందని చూపించుట.

**లేఖనము :** రోమా 1:24-32.

**నిర్వచనములు :** రోమా 1:29-32.

1. దుర్నీతి: అడికియ (adikia) -అన్యాయము, ధర్మవిరోధము, తన స్వంత మనస్సాక్షి చేత న్యాయముగా ఉండవలెనని మానవునికి తెలిసిన ప్రమాణము చొప్పున న్యాయముగా లేకపోవుట.
2. జారత్వము: పొనేరియా (poneria) -న్యాయము కాని లైంగిక సాంగత్యము.
3. దుష్టత్వము: చెడు, దుర్మార్గపు లేక విలువలేని.
4. లోభము : ప్లియోన్క్సియా (pleonxia) -ఎక్కువ కలిగియుండాలని కోరిక, ఎల్లప్పుడూ చెడు భావముతో ఉండుట (బలవంతముగా పుచ్చుకొను) చెడుగా అవకాశమును సంపాదించుట లేక తీసుకొనుట.
5. మత్సరము : కాకియ-ఐల్ (kakia-eil) -చెడుతనము సాధారణముగా భయం కరమైన ప్రవర్తన.
6. ఈర్ష్య : ఫతొనాస్ (phathonos) -అసూయ, ఇతరుల సమృద్ధిని గూర్చి గాని అవకాశములను గూర్చి గాని వినుట వలన గాని చెప్పుట వలన గాని కలిగే కోపము.
7. నరహత్య : ఫోనాస్ (phonos) -హత్య కార్యము.
8. కలహము : ఎరిస్ (eris) -వివాదము, అసమ్మతి, విరోధమైన స్వభావము.
9. కపటము : డొలాస్ (dolos) -ప్రాథమికముగా ఎర లేక ఉచ్చు, కుట్ర పన్నుట, వంచన చేయుట.
10. కుటిలబుద్ధి : కాకొయె థెరియ (kakoetheria) -దుష్ట స్వభావము, ప్రతిదానిని చెడ్డ నిర్మాణముగా చేయు చెడు ప్రవర్తన.
11. కొండెగాండ్రు : సితురిస్టిస్ (psithuristis) -చెడు భావములతో ఒక దానిని విమర్శించుట.
12. అపవాదకులు : కటలోసాస్ (katalosos) -వ్యతిరేకముగా మాట్లాడుట.
13. దేవ ద్వేషులు : థియోస్టుజిస్ (theostuges) -దేవునికి ద్వేషముగా, దేవుడ్ని అసహ్యించుకొనువారు.
14. హింసకులు : హూబ్రిస్టెస్ (hubristes) -హింసకుడు, గౌరవము లేకుండా లేక వ్యతిరేకముగా, అవమానపరచుట.
15. అహంకారులు : హూపెరెఫనొస్ (huperephanos) -అధికముగా గర్వించుట, ఇతరులకు పైగా హెచ్చించుకొనుట, ఎల్లప్పుడు ఈ మాట బైబిలులో చెడుగానే వాడబడినది.
16. బింకములాడువారు : అలజోన్ (alazon) -గొప్ప సంగతులను తీసుకొనుటకు, ప్రాథమికముగా దేశములో అటు ఇటు తిరుగు దేశ దిమ్మరి, స్థిరత్వం లేనివాడు, వేషము వేసి మోసగించువాడు, దొంగవైద్యం, నకిలీ.
17. చెడ్డవాటిని కల్పించువారు : ఎఫెయురెటెస్ (epheuretes) -క్రొత్తగా కనిపెట్టు వాడు. అంటే చెడ్డవాటిని జాగ్రత్తగా చేయువాడు. కకొస్ (kakos) -చెడు, నైతికంగా మరియు న్యాయముగా దుష్ట స్వభావములు కనుగొనుట.
18. తల్లిదండ్రులకవిధేయులు : ఎపైతెస్ (apeithes) -లోబడుటకు ఇష్టపడని, మూర్ఖమైన తృణీకరణ.
19. అవివేకులు : అసునెటొస్ (asunetos) -మనస్సుతో గ్రహించకపోవుట, పరిగణించకపోవుట.
20. మాట తప్పువారు : అసున్థెటొస్ (asunthetos) -ఒక నిబంధనకు కట్టుబడి యుండకపోవుట, నమ్మినవారిని వంచించుట.
21. అనురాగరహితులు : అస్టోర్గొస్ (astorgos) -బంధువర్గము వైపు కఠిన హృదయము కలిగియుండుట.
22. నిర్దయులు : అనెలీమొన్ (aneleemon) -దయలేకుండుట (దయ, కనికరం, జాలి ఇతరులకు దయనీయ పరిస్థితులను బట్టి మరియు ప్రత్యేకముగా ఒక పనిలో వ్యక్తపరచబడును)
23. వైరము : అస్పొండొస్ (aspondos) -ఒక నిబంధనలోకి ప్రవేశించుటకు గ్రహించనివాడు. యుద్ధస్థితి, ఆగిపోకుండా అదే స్థితిని కలిగియుండువాడు (క్షమాగుణము లేని వ్యక్తి).

### పాఠము

"తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లక పోయిరి" అని చెప్పబడిన ప్రజల యొక్క లక్షణములను మరియు ప్రవర్తనను పైన దయచేసి చదువుము (రోమా 1:28). ఈ ప్రజలు ఈ గుణలక్షణములను అభివృద్ధి చేసుకొనుటకు వారు ఆలోచించ లేదు. నేటి ప్రజల వలెనే వారు కూడా సంతోషమును వెదకిరి; అయిననూ, వారు వెదికే ప్రయత్నములో వారొక తప్పు చేసిరి.

వారు సత్యమును అడ్డగించిరని మన ముందటి అధ్యయనము తెలిపినది. సృష్టికర్తయైన దేవున్ని గూర్చిన సత్యమును వారు అడ్డగించిరి. సత్యము ఖాళీయగుట చేత జీవితములో వారి ఉద్దేశములను గూర్చిన అవగాహన లేకుండా మిగిలిపోయిరి. ఈ తరుణములో వారి స్వంత ఉనికి కొరకు భౌతికసృష్టిని కేంద్రముగా మరియు ఉద్దేశముగా చేసుకొనుటకు ప్రయత్నించిరి. వారి ఉనికిని అర్థవంతముగా చేసుకొనుటకై సృష్టింపబడిన వాటి మధ్యలో ఒక శక్తిని కనుగొనుటకు ప్రయత్నించిరి. వారి భౌతిక అవసరతలు "స్వభావము" కంటె ముఖ్యమైనవిగా మారెను. మాంస యుక్తమైన శరీరమును మరియు వారి భౌతిక జీవితము (సూకే) చేత సంపూర్తి చేయబడు విషయములును వారికి నిజమైన వ్యక్తి కంటె ముఖ్యమైనవిగా మారెను. మానవుని ఆత్మీయ మూలమును మరియు దానియొక్క అభివృద్ధిని వారు తమ లక్ష్యముల వలె పోగొట్టుకొనిరి. వారి ఆత్మలు సృష్టింపబడిన వాని పోలికైయున్న సృష్టికర్త యొక్క దృష్టిని పోగొట్టుకొనెను (యాకోబు 3:9). అయోమయస్థితి అభివృద్ధి ఆయెను మరియు వారి జీవితములలో పాపము ఏలునట్లుగా దేవుడు వారిని అప్పగించెను. దేవుని ఉగ్రత వారి మీద ఉండెను.

సత్యము లేనివారుగా మారినటువంటి ప్రజలను గూర్చి మరలా అభ్యసించెదము. వారి వ్యక్తిత్వము, గుణము మరియు ప్రవర్తన యొక్క భయంకరమైన స్థితిని చూచుటకై కేవలము ఇరవై మూడు పదములలో ఒక్కొక్క దానిని మనము చూస్తే సరిపోతుంది. దేవుడు లేని జీవితమును గూర్చి పౌలు చెప్పిన దానిని మనము సందేహించినట్లయితే, మనము చేయవలసినది ఏమిటంటే దినపత్రికలను చదివి ఈ కాలములో జరుగుచున్న కార్యములను గమనించుట. దేవుడు లేకుండా ఉన్న మానవుని గూర్చి అపొస్తలుడైన పౌలు చెప్పిన వివరణ వలె అది చదువబడుతుంది.

కొండ మీద ప్రసంగములో యేసు వివరించిన వ్యక్తివలె మనము మారవలెనంటే మనము తప్పక సత్యమును కలిగియుండవలెను. దేవుడు సృష్టికర్తవలె ఉన్నాడను దానిని గూర్చిన సత్యము మరియు ఆయనకు పిల్లలుగా ఉండవలెనని మానవాళి ఏ రీతిగా దేవుని పోలికెలో సృష్టింపబడెనో అను దానిని గూర్చిన సత్యము మన ప్రారంభ దశయైయున్నది (హెబ్రీ. 12:9). మనము దేవుని పిల్లలలో ఒకరివలె ఉండగలుగుటకై విశ్వాసమును వృద్ధి చేసుకొందుము (రోమా 8:22,23). మనము క్రొత్త నిబంధనను మరియు క్రీస్తునందు ఆశీర్వాదములను అంగీకరించెదము (ఎఫెసీ. 1:3-14). మన అంతరంగ పురుషుని గూర్చిన సత్యమును అడ్డగించుట ఆపివేయుదుము. మనము పశ్చాత్తాపపడుదుము.

*లేదా, దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా? రోమా 2:4.*

## చర్చకోసం ప్రశ్నలు

1. మన పాఠములో కొంతమంది ప్రజలు అడ్డగించినది ఏమిటి? వివరించుము.
2. జీవితములో వారి లక్ష్యములపై ఈ అడ్డగింపు ఏవిధమైన ప్రభావము చూపింది?
3. నిత్యత్వమునకై తన లక్ష్యమును మానవుడు పోగొట్టుకొనినప్పుడు జీవితములో ఏ భాగము ముఖ్యమైనదిగా మారును?
4. అతని/ఆమె పాపము యొక్క ఏ విషయమునొద్ద దేవుడు మానవుడ్ని అప్పగించెను?
5. ఒకని స్వపాపము యొక్క శక్తిక్రింద జీవించుటలో వచ్చు ఫలితమేమి?
6. ఈ పాఠములోను మరియు గత పాఠములోను చెప్పబడినట్లుగా దేవుని గూర్చిన మరియు మానవుని గూర్చిన సత్యము ఏమిటి?
7. మనము సత్యమును గ్రహించినప్పుడు, మన వ్యక్తిత్వముపై అది చూపు ప్రభావము ఏమిటి?
8. సత్యమును అడ్డగించిన వారి వ్యక్తిత్వములపై అది ఏ ప్రభావమును చూపింది?